# GOVERNMENT DEGREE COLLEGE
# CHINTURU,EAST GODAVARI
## Affiliated to Adikavi Nannaya University

NEWS LETTER
FEBRAURY 2022


| S.NO | ACTIV ITY | PAGE NO. |
|---|---|---|
| 1 | Industrial visit | 2 |
| 2 | Central budget awareness program | 3 |
| 3 | International safe internet day | 4 |
| 4 | National women's day | 5 |
| 5 | Extension Lecture | 6 |
| 6 | Fresher's Day Celebrations | 7-8 |
| 7 | International mother Language | 9 |
| 8 | Financial Digital literacy | 10 |
| 9 | Digital Literacy awareness program | 11 |
| 10 | National science Day celebrations | 12-14 |

# Industrial Visit on 05.02.2022




Industrial visit program conducted by the Head of the department of Economics sri G. Venkatarao ,his explained for arts students about small scale industries , how to get employability. In this occasion Dr.Y.padma, HOD of Botany ,also spoke to students for how to make projects industrial visits , How to utilize the industrial visits.



## విద్యార్థులకు క్షేత్రస్థాయి అవగాహన

ప్రజాశక్తి - చింతూరు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో చిన్న తరహా పరిశ్రమల నిర్వహణ, ఉత్పత్తి ప్రక్రియ అను అంశంపై డిగ్రీ మూడవ సంవత్సర విద్యార్థులకు క్షేత్రస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె. రత్న మాణిక్యం మాట్లాడుతూ యూనివర్శిటీ గ్రాంట్ సంఘం నిబంధనల ప్రకారం డిగ్రీ మూడవ సంవత్సరం విద్యార్థులు తరగతి విద్యతో పాటుగా చిన్న తరహా పరిశ్రమల నిర్వహణ, ఉత్పత్తి ప్రక్రియ, అకౌంటింగ్ విధానం అనే అంశాలపై విద్యార్థులు క్షేత్ర స్థాయి పర్యటన చేసి రికార్డ్ సమర్పించాలని, తద్వారా విద్య అనంతరం ఉపాధి అవకాశాలు పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఎర్రంపేట నందు గల రైస్ మిల్లును సందర్శించారు. అక్కడ మిల్లు నిర్వహణ తీరు, ఉత్పత్తి విధానం,ఉపాధి, మార్కెటింగ్, ఉప ఉత్పత్తుల విధానం తదితర అంశాలను పరిశీలించి, సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాస్త్ర విభాగ అధిపతి జి.వెంకట్రావు, వాణిజ్య శాఖాధిపతి హారతి, రాజనీతి శాస్త్ర అధిపతి అప్పనమ్మ, మౌనిక, లక్ష్మయ్య, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

GOVERNMENT DEGREE COLLEGE

సదస్సులో పాల్గొన్న డిగ్రీ విద్యార్థులు, అధ్యాపకులు

Sun, 06 February 2022
epaper.prajasakti.com/c/66061881





# CENTRAL BUDGET AWARNESS PROGRAM ON 08.02.2022




The **Union Budget of India**, also referred to as the *Annual Financial Statement* in Article 112 of the Constitution of India is the annual budget of the Republic of India. The Government presents it on the first day of February so that it could be materialized before the beginning of new financial year in April. Until 2016 it was presented on the last working day of February by the Finance Minister in Parliament. According to union budget 2022-23 for awareness program for students minimum knowledge purpose . This program organized by the ECONOMICS Department Head Mrs. G .Venkatrao .



## చింతూరు డిగ్రీ కాలేజీలో కేంద్ర బడ్జెట్‌పై చర్చ!

**చింతూరు, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):** స్దానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నాడు 2022 ఆర్దిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ పై చర్చా కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్స్ పాల్ కె.రత్నమాణిక్యం తెలిపారు. చర్చ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ డిజిటల్ బడులు, సాంకేతిక సాగు ఏకీకృత రిజిస్ట్రేషన్ విధానం ఆర్దిక వ్యవస్దకు వాడే శోదక శక్తులు వంటి వాటి ద్వారా డిజిటల్ రంగంవైపు భారత్ అడుగులు వేయటం శుభపరిమాణం. అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి నంతవరకు విభజన హమిలైన ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు విశాఖ రైల్వే జోన్ విజయవాడ నుండి విశాఖపట్నం వరకు మెట్రో లైన్ ప్రాజెక్టుల కోసం జాతీయ స్దాయి సంస్దల కోసం కనీస బడ్జెట్లో ప్రస్తావన లేకపోవడం బాధాకరం అని అన్నారు. ఆర్థికశాస్త్రం విభాగాధిపతి జీ.వెంకటరావు మాట్లాడుతూ జాతీయ రహదారులకు రాష్ట్ర ఆర్దిక సహాయం కోసం పెట్టుబడుల నిధులు పెంచడం అత్యవసర పరపతి హామీ పథకాన్ని 2023 వరకు పొడిగించడం, చిన్న మధ్య తరగతి పరిశ్రమల కోసం పరపతిని పెంచడం ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ శేఖర్ మాట్లాడుతూ ఆదాయపు పన్నును యధావిధిగా కొనసాగిస్తూ వేతన జీవులకు ఉసూరు మనిపించారన్నారు. వాణిజ్యశాఖ విభాగాధిపతి జీ.హారతి మాట్లాడుతూ ప్రపంచ స్దాయి నాణ్యమైన విద్యను దేశంలోని విద్యార్థులకు అందుబాటులో వుంచేందుకు డిజిటల్ యూనివర్సిటీ ఏర్పాటుకు నిర్ణయించటం హర్షించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్.అప్పనమ్మా, ఎం.నాగమోహనరావు, వి.పద్మా, శకుంతల ఆర్.మౌనిక, పి.ఏడుకొండలు, వి.లక్ష్మయ్య మరియు విద్యార్ధిని విద్యార్దులు పాల్గొన్నారు.






# International Safe internet Day on 08.02.2022










2005 onwards across the world entire total countries conducted international safe internet day ,in our college motivated to students for safe internet using because now a days cyber criminal s there . Thats why every one has a knowledge in internet. In this program participated senior lecturer sri G. Venkatrao lecturer in econonmics , G.Harathi HOD in Commerce , K.Sridevi , S.Appanamma . Shekar mulli etc.

# NATIONAL WOMENS DAY CELEBTRATIONS ON 13.02.2022



Sarojini Naidu birth day celebrated by women empowerment cell occassion of national women s day . Our faculty members spoke to students for sarojini naidu achievements , goals , she was developed women education system and estableshed so many educational institutions mostly in Hyderabad she was estableshed AMS (Andra mahila Sabha) is the one of the best institution for girls in Hyderabad.







# EXTENSION LECTURE ON 17.02.2022



We are invited Mr.s. Dr. C.Ravikumar Scientiest in Tassar silk board , Telangana, He was interacted with science students in our college ,His given tips for how to research , how to get new things and new subjects especially botany , zoology , horticulture students . Organized by senior lecturer sri.G.Venkatarao, also participated saikumar, Dr.Y.Padma,shekar mulli, etc.





# FRESHERS DAY CELEBRATIONS ON 19.02.2022



Every year 2nd &3rd year students welcoming purpose conducted fresher's day celebrations , in this occasion they are shared feeling with new students for new Goals , Ambitions .






## ఏద్యార్థి దశ ఎంతో కీలకమైనది

ాట్లాడుతున్న ఏపీవో సూర్యనారాయణ

నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు

- చింతూరు ఐటీడీఏ ఏపీవో సూర్యనారాయణ
- డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే

ంతూరు: విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, కళాశాల కు కొత్తగా వచ్చే విద్యార్థులతో సీనియర్లు సోదర ావంతో మెలగాలని ఐటీడీఏ ఏపీవో సూర్యనారా ుణ అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాలలో శనివారం ర్వహించిన ఫ్రెషర్స్ డే కు ఏపీవో ముఖ్య అతిథిగా ాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ తమ బిడ్డల విష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో కష్ట డి చదివిస్తున్నారని, వారి కలలను వమ్ము చేయకుం ా బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రత్న మాణిక్యం మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో కార్పొరేట్ కళాశాలల కంటే ప్రభుత్వ కళాశాలల్లోనే బోధన ఎంతో మెరుగ్గా ఉంద న్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆంగ్ల మాధ్యంపై పట్టు సాధించడం ద్వారా మంచి ఉద్యోగాలు సాధించవచ్చన్నారు. ఈ సందర్భంగా ఏపీవో సూర్యనారాయణను కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సన్మానించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్, జూనియర్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివా సరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.


సాక్షి Sun, 20 February 2022
https://epaper.sakshi.com/c/66349863










# INTERNATIONAL MOTHER LANGUAGE DAY ON 21.02.2022




**International Mother Language Day** is a worldwide annual observance held on 21 February to promote awareness of linguistic and culturalization and to promote multilingualism. First announced by UNESC on 17 November 1999, it was formally recognized by the United Nations General Assembly with the adoption of in 2002. mother language through which is the people of a nation express their ideas, thoughts, feelings and emotions clearly .





ఈనాడు
epaper.eenadu.net

# తెలుగు భాష అమృతం

**చింతూరు, న్యూస్‌టుడే:** తెలుగు భాష అమృతం వంటిందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రత్న మాణిక్యం పేర్కొన్నారు. సోమవారం చింతూరు డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. అధ్యాపకులు శ్రీదేవి, శేఖర్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

**రంపచోడవరం:** స్థానిక ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో ప్రిన్సిపల్ ఎం.చినబాబు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు చిత్రలేఖనం, నృత్యం, తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మాతృభాషను ఆదరించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రిన్సిపల్ సూచించారు. ఈ సందర్భంగా తెలుగు భాషను కాపాడుదామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. టి.వెంకటేశ్వర్లుదొర, అధ్యాపకులు, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్

## అమ్మభాషను ఆదరిద్దాం

**సీతానగరం:** మండలంలోని బొబ్బిల్లంక జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మభాషను ఆదరించాలని.. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు ఆ మాధుర్యాన్ని పంచాలని వక్తలు సూచించారు. విద్యార్థులకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు కోలా సత్యనారాయణ విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు ఎస్.సుందర్రావు, రేష్మ, పాపారత్నం పాల్గొన్నారు.

బొబ్బిల్లంకలో అలరించిన చిన్నారుల వేషధారణ

**నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం):** తెలుగుభాషలో ఉన్న మాధుర్యం ఎంతో ఉన్నతమైనదని నన్నయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ అన్నారు. వర్సిటీ తెలుగు శాఖ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు ఆచార్య రంకిరెడ్డి రామ్మోహన్‌రావు, తెలుగుశాఖ విభాగాధిపతి వరప్రసాద్, వాసు, లక్ష్మీనరసమ్మ తదితరులు మాట్లాడారు.

**పాతతుంగపాడు(రాజానగరం):** స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈవో వి.లజపతిరాయ్ మాట్లాడుతూ.. మాతృభాషలో చేయాల్సిన పాఠ్యాంశాల ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్ఎం కె.వి.రమణరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ధవళేశ్వరం:** బొమ్మూరులోని ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థలో ప్రిన్సిపల్ సూజెక్ష రామసుబ్రహ్మణ్యం, రాముడు, జోసఫ్, బాలరాజు, కళావతి తదితరులు పాల్గొన్నారు. బొమ్మూరులో తెదేపా నాయకుడు మత్సేటి శివసత్యప్రసాద్ ఆధ్వర్యంలో జీపీఆర్ పాఠశాల ఉపాధ్యాయుడు గూటం స్వామిని సత్కరించారు.

**హుకుంపేట:** బొప్పన సావిత్రమ్మ జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు ఎంఎవీఎల్‌వీ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Date : 22/02/2022 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 06

# FINANCIAL DIGITAL LITERACY ON 24.02.2022









## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్యాంక్ ఆన్లైన్ విధానంపై అవగాహన సదస్సు

**చింతూరు, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం బ్యాంక్ ఆన్లైన్ లావాదేవీలపై అవగాహనా సదస్సు నిర్వహించిన ట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీజీబీ మేనేజర్ బి.వినోద్ పాల్గొని మాట్లాడుతూ బ్యాంకు సిబ్బంది సంస్థలనుండి ఎవరికీ ఎటువంటి ఫోన్ కాల్స్ రావాలని లావాదేవీలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మోసపూరిత ఫోన్లో వస్తాయని మన ఖాతాలో ఉన్న డబ్బులను కాల్ చేసేందుకు కొంతమంది హ్యాకర్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఫోన్ చేస్తూ ఉంటారని అటువంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ కూడా లిఫ్ట్ చేయకుండా జాగ్రత్త పడాలని వెంటనే సంబంధిత అధికారుల ద్వారా విషయం తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతిసారి ఏటీఎం నుండి డబ్బులు డ్రా చేసే విషయంలో మీకు వచ్చే పిన్ నెంబర్ను ఎవరికి షేర్ చేయకుండా గోప్యంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ విభాగాధిపతి జి.వెంకట్రావు, వాణిజ్య శాఖ విభాగాధిపతి హారతి, వై.పద్మ అప్పనమ్మ, రమేష్, వి.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
శుక్రవారం, 25 ఫిబ్రవరి 2022
7

Fri, 25 February 2022
epaper.suryaa.com/c/66455206

# DIGITAL LITERACY AWARNESS PROGRAM ON 26.02.2022



In our college so many students don't have computer knowledge that's why we are collaborated with COMMON SERVICE CENTER , Rekhapalli . Those candidates digital literacy awareness camp conducted and also certificates provided.





# NATIONAL SCIENCE DAY ON 28.02.2022














# ప్రిన్సిపాల్ రత్నమాణిక్యం ఆధ్వర్యంలో సైన్స్ డే వేడుక



**చింతూరు, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):** చింతూరు ప్రభుత్వ డిగ్రి కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలను ప్రిన్సిపాల్ డాక్టర్ కే.రత్నమాణిక్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సైన్స్ విభాగాల ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పిజిక్స్ విభాగాధిపతి ఎమ్.శేఖర్ అధ్యక్షత వహించిగా ముఖ్యఅతిధిగా ప్రిన్సిపాల్ విచ్చేసారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం దేశం రూపొందించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలనే ఉద్దేశంతో ముఖ్యంగా విద్యార్థులలో అవగాహన కల్పించాలనే లక్ష్యంతో సర్ సి.వి.రామన్ రామన్ ఎఫెక్ట్ ను 28 ఫిబ్రవరి 1928 కనిపెట్టిన తేదీకి గుర్తుగా ప్రతి సంవత్సరం ఇదే రోజున జాతీయ సైన్స్ డే దినోత్సవం కార్యక్రమాన్ని వేడుకను జరుపుకొనుచున్నామన్నారు. విజ్ఞానశాస్త్రంను మరెంత ముందుకు తీసుకెళ్లాలన్నారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఫిజిక్స్ అద్యాపకుడు శేఖర్ మాట్లాడుతూ ధృవాలపై పడేకాంతి కిరాణాలు ఎలా పరిక్షేపం చెందుతాయో తెలిపే పరిశోధన ఫలితాన్ని రామన్ ఎఫెక్ట్ అంటారన్నారు. శాస్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని భారతదేశం వివిధ రంగాలలో స్వావలంభన సాధికారత సాదించిందన్నారు. ఈ కార్యక్రమంలో యం.నాగమోహన్, కే.శకుంతల, డాక్టర్ వై.పద్మా, వి.అప్పనమ్మా, జి.హారతి, మౌనిక, గౌతమి, సాయికుమార్ రాజాబాబు, కే.శ్రీలక్ష్మి, తదితర అద్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.


GOVERNMENT DEGREE COLLEGE
CHINTURU
EAST GODAVARI, ANDHRA PRADESH
NATIONAL


Thank You